క్లుప్తంగా

నేడు ఆలయ ప్రథమ వార్షికోత్సవం

నరసరావుపేట రూరల్: రెడ్డినగర్‌లోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, పొంగళ్లు అనంతరం స్వామి వారి కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు లక్ష్మీ గణపతి హోమం జరుగుతుందన్నారు.

8న కల్యాణ మహోత్సవం



వినుకొండ(నూజెండ్ల): విఠంరాజుపల్లి సమీపంలో గల సాయి బృందావనంలో శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 8న మహాశివరాత్రిని పురస్కరించుకుని పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు పూజ్యశ్రీ హిమాలయ గురువుజీ తెలిపారు. ఈ సందర్భంగా మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయన విడుదల చేశారు. అనంతరం హిమాలయ గురువు మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున గణపతిపూజ, రుద్రాభిషేకం, విశేష అలంకరణ, కుంకుమపూజ, రుద్రహోమం, మృత్యుంజయ హోమం, మహాపూర్ణాహుతి, కల్యాణం, అఘోర భస్మపూజ, లింగోద్భవ, చండీప్రదక్షిణ, అన్నాభిషేకం తదితరులు పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జట్టి శ్రీనివాసరావు, పెండేల సురేష్, బ్రహ్మం, కాశీ, పెండేల బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూరులో ఉచిత కంటి వైద్యశిబిరం

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో శివాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించినట్లు వివేకనంద పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ సంద్రపాటి చలపతిరావు శనివారం తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం పెదకాకాని శంకర కంటి వైద్యశాల జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. జనవరి 21న ఏర్పాటు చేసిన శిబిరంలో కంటి శుక్లముల ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టరు దీక్షా, పారామెడికల్ సిబ్బంది నాగబాబు, పూర్వ విద్యార్థులు కమిటీ ప్రతినిధులు గట్టుపల్లి వీరాస్వామి, సూరబత్తిని మల్లేశ్వరరావు, దావులూరి గాంధీ, దావులూరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో 'పల్స్' ర్యాలీ



రొంపిచర్ల : మండలంలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమమును జయప్రదం చేయాలంటూ శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీల నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామంలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో పల్స్ పోలియో పై గ్రామస్తులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎన్.సాయిబాబు,డాక్టర్ జగన్ నరసింహారెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, హెల్త్ సూపర్ వైజర్ రామయ్య, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమైక్యలతో ప్రకృతి వ్యవసాయాన్ని నిర్వహించాలి



ఈపూరు: మండల కేంద్రంలో మండల సమైక్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం రంగారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి మండల సమైక్యలు ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీగా బాధ్యతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రకృతి వ్యవసాయం మండలంలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా వ్యాపించేందుకు దోహదపడుతుందని సూచించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా నేచురల్ ఫార్మింగ్ అసోసియేట్ సైదయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా విషరహిత ఆహారం లభించడంతో పాటు రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. పెరటి తోటలు పెంచడం ద్వారా కుటుంబం ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. కార్యక్రమంలో సీసీలు సుబ్బారావు, రామారావు, రాజు, హనుమంతరావు, గిరి, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ తిరుపతిరావు, భాస్కర్ రావు, యూనిట్ ఇన్‌చార్జి లక్ష్మ నాయక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఏబీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి జగనన్న కృషి

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- రేమిడిచర్లలో సచివాలయ భవనం ప్రారంభం



గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి: పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ పరిపాలన వ్యవస్థను తీసుకొచ్చి 1.30 లక్షలకు పైగా ఉద్యోగాలను కల్పించి ప్రతి సంక్షేమాన్ని గడప ముందుకే తీసుకొచ్చి, ఎలాంటి సమస్యలైనా గ్రామంలోనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతిగ్రామంలో గ్రామపరిపాలన విధానాన్ని తీసుకొచ్చి సుపరిపాలనను అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలైనా మండలంలో ఉన్న మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేదని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందాలని నేరుగా వారి ఖాతాల్లోకే డబ్బులను జమ చేస్తున్నామన్నారు. గత టీడీపీ హయాంలో పింఛన్ వెయ్యి రూపాయలు ఇస్తే, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ హయాంలో రూ.3 వేల వరకు ఇస్తున్నామని చెప్పారు. అర్హులైన వారందరికీ ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారుజామున వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి మరీ పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి కోసం కృషి చేస్తుంటే అబద్ధపు ప్రచారాలతో బురద చల్లే ప్రయత్నం చేస్తుంది పెత్తందారి వ్యవస్థేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో యుద్ధంలో ప్రజలు మంచి వైపు అడుగులు వేయాలని కోరారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలు గమనించి ప్రజామద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యతోనే లక్ష్యసాధన

వినుకొండ(నూజెండ్ల): క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య ద్వారానే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక గీతాంజలి స్కూల్లో శనివారం జరిగిన పది విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగించుకోవాలన్నారు. కష్టపడి చదువుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించి మన ప్రాంతానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గత ఏడాది పదో తరగతిలో 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయల నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ సాంబశివరావు, కౌన్సిలర్లు షేక్ షకీలా, ఎంఎస్‌కే బాషా, ప్రిన్సిపాల్ తేళ్ల కృష్ణవేణి, కరస్పాండెంట్ వై.ఎల్.కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

రొంపిచర్ల: మండలంలోని వి.రెడ్డిపాలెం ఆదర్శపాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ శనివారం తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2014 సెప్టెంబర్ నుంచి 2019 సెప్టెంబర్ లోపుగా జన్మించి ఉండాలన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నిరవధికంగా చదివి ఉండాలన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్‌కు అర్హత పొంది ఉండాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించి వారికి వచ్చిన జనరల్ నెంబర్ ఆధారంగా ఇంటర్‌నెట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లు పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. ప్రశ్నాపత్రం ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుందన్నారు. అర్హత సాధించిన విద్యార్థులను ప్రతిభ, రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రవేశం కల్పిస్తామన్నారు.వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి..



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): మతుకుమల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో బానిసలుగా చూసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోక విసుగు చెందామని, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా చేస్తున్న అభివృద్ధిని చూసి, నియోజకవర్గంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న బ్రహ్మనాయుడు పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరామని వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులుగా చూస్తామని, రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వారి బ్యాంక్ ఖాతాల్లోనే సంక్షేమ పథకాల నగదు జమ చేయడం జరిగిందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీకి పట్టంకట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండలస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో కంది పంటకు సరైన మద్దతు ధర

- మార్కెట్ ధరకే కంది కొనుగోళ్లు
- జిల్లా వ్యవసాయాధికారి మురళి



కనపర్రులో రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

నాదెండ్ల: ఖరీఫ్ సీజన్‌లో పండిన కంది పంటను రైతు భరోసా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ధరకు అనుగుణంగా కొనుగోలు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళీ చెప్పారు. నాదెండ్ల మండలం కనపర్రు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటా రూ.9614.93 పైసలు కాగా, మరో రూ.74.65 పైసలు కూలీ, రవాణా ఖర్చుల నిమిత్తం చెల్లిస్తున్నామన్నారు. మొత్తం మీద క్వింటా ధర రూ.9689.58 పైసలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని, రైతులు రబీలో వేసిన పంట ఉత్పత్తులను అమ్ముకోవాలని కోరారు. విత్తన కొనుగోలు నుంచి పంట ఉత్పత్తుల వరకూ మార్కెట్ ధరలకు అమ్ముకునే వెసులుబాటుతో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని ఆయన వివరించారు. అనంతరం రబీ సీజన్‌లో వేసిన పంటల వివరాలతో పొందుపరచిన సామాజిక తనిఖీ రిపోర్టును ఆయన పరిశీలించారు. కొద్దిసేపు స్థానిక రైతులతో మాట్లాడారు. సామాజిక తనిఖీలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఈ నెల 5వ తేదీలోగా రాతపూర్వకంగా ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. ఆయనతో పాటూ జిల్లా వ్యవసాయ కార్యాలయం ఏడీఏ రవికుమార్, స్థానిక వ్యవసాయాధికారి ఎ.హరిప్రసాద్, వీహెచ్ఏ రామాంజమ్మ ఉన్నారు.

20 మెట్రిక్ టన్నులు కందులు కొనుగోళ్లు

శావల్యాపురం: ప్రభుత్వ ఆదేశాలు మేరకు కందులు క్వింటా మద్దతు ధర 9680 రూపాయలకు రైతు భరోసా కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పల్లపోతుల ప్రవీణ్ శనివారం తెలిపారు. కంది పంట సాగు చేసిన దళారుల నుంచి మోసపోకుండా ఉండటానికి నేరుగా రైతుభరోసా కేంద్రాల ద్వారానే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన రెండు రోజుల వ్యవధిలో రైతు బ్యాంకు ఖాతాలో నేరుగా నగదును ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. గత వారం రోజుల నుంచి 20 మెట్రిక్ టన్నులు కందులు రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. రైతులకు గోనె సంచులు, కూలీ, రవాణ ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. చివరి గింజ వరకు కంది పంటను కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు.

అత్యుత్తమ మార్కులు సాధన కోసం...

వినుకొండ(నూజెండ్ల): నరసరావుపేట ఉప విద్యాశాఖ అధికారి కె.వేణుగోపాల్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ప్రతిభ గల పదో తరగతి విద్యార్థులకు స్థానిక లయోలా పాఠశాలలో అటైన్మెంట్ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి జడ్పీహెచ్ పాఠశాలలో టాప్ 4 స్థానాల్లో నిలిచిన ప్రతిభ గల విద్యార్థులను ఎంపిక చేసి వారికి నిర్వహిస్తున్నామన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించేందుకు విద్యార్థులకు సబ్జెక్టుల్లోని పలు అంశాలను వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ సమన్వయకర్త సీహెచ్. వీరప్పయ్య, లయోలా ఇన్‌చార్జి హెచ్ఎం ఈ.వి.రాంబాబు, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరాజు, జి.సీహెచ్.గోవిందు తదితరులు పాల్గొన్నారు.



● **ఇందుమూలముగా...**

తల్లిదండ్రులు తమ 0–5 సంవత్సరములలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఆరోగ్య కేంద్ర పరిధిలో 5 సంవత్సరాల లోపు పిల్లలు 2,439 మందిని గుర్తించాం. వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు 21 బూత్‌ల ఏర్పాటు చేయడంతోపాటు 84 మంది సిబ్బందిని నియమించాం. కావున పల్స్ పోలియో కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రొంపిచర్లలో శనివారం మైక్ ప్రచారం నిర్వహించారు.

– రొంపిచర్ల

సమస్య పరిష్కారంలో సెక్రటరీలు బాధ్యతగా వ్యవహరించాలి

- అప్పుడే పట్టణ సుందరీకరణ సాధ్యం
- మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి



మాట్లాడుతున్న కమిషనర్ రవిచంద్రారెడ్డి

నరసరావుపేట: ప్రతీ ఒక్క సెక్రటరీ ప్రతిరోజూ వార్డులో పర్యటిస్తూ చెత్త, డ్రెయిన్లు, నూతన నిర్మాణాలతో పాటు ప్రతి సమస్యను పరిశీలించి, వార్డు ప్రజల ద్వారా తెలుసుకునీ రిజిస్టర్‌లో నమోదుచేసి వెంటనే పరిష్కరించటం ప్రథమ బాధ్యతగా చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. అప్పుడే పట్టణ సుందరీకరణ సాధ్యమౌతుందన్నారు. శనివారం వార్డు శానిటేషన్, ప్లానింగ్, ఎమినిటీ సెక్రెటరీలతో మున్సిపల్ బంగ్లాలో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తమ దృష్టికి వచ్చిన సమస్య ఇది మా సమస్య కాదని, వేరే సెక్రటరీ క్లియర్ చేస్తారని చెప్పకుండా సచివాలయంలో తోటి సెక్రటరీలతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలన్నారు.

నూతన భవన నిర్మా ణం జరిగేటప్పుడు ప్లానింగ్ సెక్రెటరీ వాటి యజమానులకు డ్రైన్స్‌పై ఎటువంటి నిర్మాణ మెటీరియల్ పడకుండా బండలు వేసుకోవాలని, అదేవిధంగా ర్యాంప్‌లు కట్టేటప్పుడు డ్రైన్లలో పూడిక తీసేందుకు అనువుగా మధ్యలో గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించాలన్నారు. శానిటేషన్ సెక్రటరీ ప్రతిరోజు వార్డులో తిరిగేటప్పుడు డ్రైన్లలో ఎక్కడైనా మురుగు ఆగి ఉందా, ఆగితే అడ్డంకిగా ఏమున్నాయో నోట్ చేసుకొని వర్కర్స్ ద్వారా వాటి అన్నింటిని క్లియర్ చేయించాలన్నారు. వార్డు ఏమినిటీ సెక్రటరీలు తమ వార్డులో ఎక్కడైతే డ్రాయింగ్స్ సక్రమంగా లేవో, డ్రెయిన్లు డ్యామేజీ అయితే వాటిని నోట్ చేసుకొని సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్‌కి నివేదించాలని, వాటికి సంబంధించిన నూతన డ్రెయిన్లు నిర్మాణ పనులకు అంచనాలు వేసి వాటి స్థానంలో నూతన నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు. వార్డులు సుందరంగా ఉండటంలో సెక్రటరీల పాత్ర ముఖ్యమైనదని కావున ప్రతి ఒక్కరూ తమ సొంత బాధ్యతగా తీసుకుంటే ఈ నగరాన్ని మరింత సుందరవనంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలియజేశారు. పట్టణ ప్రజలు కూడా పురపాలక సంఘానికి సహకరిస్తూ తమ భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు మీరే స్వతహాగా ఇలాంటివి ఏర్పాటు చేసుకున్నట్లయితే మరింత సులువుగా సమస్యను పరిష్కరించే విధంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఇ ఓలేటి శ్రీనివాసరావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకట కోటయ్య, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లు రాము నాయక్, స్వర్ణ రాజు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం.. వెనకడుగు వేయం

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు



ఇంటింటి పర్యటనకు వచ్చిన మల్లెల రాజేష్ నాయుడుకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

చిలకలూరిపేట: రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. పట్టణంలోని 38వ వార్డులో శనివారం రాత్రి మన జగన్–మన భవిత, మన ఊరు – మన రాజేష్ కార్యక్రమం జోరుగా..హుషారుగా కొనసాగింది. ఈ సందర్భంగా 29వ వార్డు సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను స్థానిక ప్రజలకు మల్లెల వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అంది ఆయా కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు.

వార్డు పరిధిలో రూ.16,91,71,183 అభివృద్ధి జరిగిందన్నారు. ఇందులో డీబీటీ కింద వార్డులోని 3523 మందికి రూ.10,80,38,881 లబ్ధి నేరుగా తమ ప్రభుత్వంలో అందాయన్నారు. ఇవిగాక నాన్‌డీబీటీ కింద 1632 పనులకు వార్డుకు రూ.6,00, 32,302 కోట్లు వెచ్చించనట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రధాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, చిలకలూరిపేటలో తనకు అండగా ఉండి మద్దతు నివ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్‌చార్జ్ యాదాల సుజాత, నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, బాలకోటి నాయక్, అంజిరెడ్డి, తోట నాగపూర్ణ చంద్రావు జిలాని, రమేష్, మస్తాన్‌వలి, పెన్నా సాంబశివరావు, గొంటు శ్రీనివాసరెడ్డి, గుత్తా వేమలయ్య, మిరియాల సురేష్, అంజిబాబు నాయక్, బేరింగ్ మౌలాలి, ఏవీఎం సుభాని, గుంజి వీరాంజనేయులు, అన్నప్ప, దేవరకొండ నాగేశ్వరావు, పాల్గొన్నారు.

బీసీలు అందరూ వైఎస్సార్ సీపీ వైపే


26వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



పెద్దచెరువులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో బీసీలు అందరూ వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం రాత్రి పెద్దచెరువులోని 26వ వార్డులో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐకమత్యంతో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. ఇక్కడ ఎక్కువగా బీసీలు నివాసం ఉంటున్నారని, వారందరికీ ప్రభుత్వ పథకాలు పొంది ఆనందంగా ఉన్నారన్నారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని, చేసుకుంటేనే పథకాలు లభిస్తాయనే ఆలోచనలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో 175 సీట్లు సాధించేందుకు తమ వంతు సహకారాన్ని అందజేస్తామని బీసీ వర్గీయులు చెప్పారన్నారు. 2019 ఎన్నికల కంటే మెరుగైన మెజార్టీ ఈ వార్డులో సాధిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు గులాబ్ రసూల్, నాయకులు మోటుపల్లి అంజి, చిన్ని శ్రీనివాసరావు, షేక్ మాబు, షేక్ నాగూల్ మీరా, ఎన్‌కే ఆంజనేయులు పాల్గొన్నారు.

విన్సెంట్‌పాల్‌కు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న విన్సెంట్‌పాల్

చిలకలూరిపేటటౌన్: పట్టణానికి చెందిన డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్‌కు మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణ్ సేవా పురస్కారం అందించారు. గతనెల 25వ తేదీన కరువది ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో విన్సెంట్‌పాల్ ఈ గౌరవ పురస్కారాన్ని అందుకోవాల్సి ఉంది. అయితే సదరు కార్యక్రమానికి హాజరు కానందున ఆయా సంస్థ ప్రతినిధులు పట్టణానికి వచ్చి శనివారం ఈ గౌరవ పురస్కారాన్ని అందజేశారు. ఏవీ శివయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కె.బుచ్చేశ్వరరావు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, దార్ల బుజ్జిబాబు, అంథోని, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బిట్రా నాగేశ్వరావు, ఆర్ఆర్‌హెడ్స్ సంస్థ అధ్యక్షులు పులిపాటి కేనడి, వైఎంసీఏ అధ్యక్షులు రామమోహన్ పాల్గొని ప్రసంగించి సత్కరించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నాదెండ్ల: మండలంలోని కనపర్రు, ఇర్లపాడు, అమీన్‌సాహెబ్‌పాలెం, ఎండుగుంపాలెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ డీవీవీ వరకుమార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు, బీఎల్‌వోలతో కలిసి పోలింగ్ కేంద్రాల్లోని ఎన్నికల నిర్వహణకు అనువుగా వెంటిలేషన్, విద్యుత్, తాగునీరు, ర్యాంపు, బల్లలు తదితరాలు పరిశీలించారు. మండల పరిధిలో మొత్తం 1–57 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. పద్దెనిమిదేళ్ళ పైబడిన యువతీ యువకులు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పొదుపు సంఘాలు ప్రకృతి సాగువైపు మళ్లాలి

ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం అమలకుమారి

యడ్లపాడు: ఇకపై స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా డీపీఎం కె.అమలకుమారి చెప్పారు. స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె సమాఖ్య ప్రతినిధులకు, పొదుపు సంఘాల లీడర్లకు ప్రకృతి వ్యవసాయ విధాలనాలు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ప్రకృతి సేద్యంతోనే సాధ్యమన్నారు. పురుగు మందులు లేని ఆరోగ్యం, ఆనందం పంచే నాణ్యమైన ఉత్పత్తులు దిగుబడి చేయవచ్చన్నారు. తద్వారా భూసారం కూడా దెబ్బతినకుండా ఉంటుందని వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం పద్ధతుల్ని అమలు చేసేందుకు సమాఖ్య ప్రతినిధులు తీర్మానించడంతో అందరూ ఆమోదించారు. ఏడీపీఎం వంగూరి ప్రేమరాజు, ఏపీఎం జీవన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆర్ సెల్వీ, కార్యదర్శి ఏ శ్రీలక్ష్మి, కోశాధికారి థామసమ్మ, వివిధ గ్రామాల సంఘలకు చెందిన లీడర్లు పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE: GUNTUR

I.P No: 8/2024

BETWEEN :

Gangisetty Chinna Koteswara Rao, S/o. Peddaiah, R/o Door No 1-2-33, 2/14 Brodipet, Guntur-522002. ...Petitioner

and

1)Kethineni Vanu, S/o. Subbarao, R/o. Pedda Kondaya Palem, Epuru Mandal, Palanadu Dt., 2)Kethineni Kotaiah, S/o.Subbarao, R/o. Pedda Kondaya Palem, Epuru Md., Palanadu Dt., 3)Kethineni Lakshmanjaya, S/o.Kotaiah, R/o.Pedda Kondaya Palem, Epuru Md., Palanadu Dt. 4)Sakamuri Ramesh, S/o.Not Known, R/o.Pedda Kondaya Palem, Epuru Md., Palanadu D.. 5)Kethineni Koteswararao, S/o. R/o.Pedda Kondaya Palem, Epuru Md., Palnadu Dt., 6) Kadiyala Sambasivarao, S/o.Not Known, R/o.Pedda Kondaya Palem, Epuru Md., Palanadu Dt., 7)Kethineni Ramarao, S/o.Kotaiah, R/o. Pedda Kondaya Palem, Epuru Md., Palanadu Dt. 8)Kethineni Anil, S/o. Krishnaiah, R/o.Pedda Kondaya Palem, Epuru Md., Palanadu D.. 9)Shaikamuri Anjaiah, S/o. Subbaiah, R/o. Pedda Kondaya Palem, Epuru Md. Palanadu Dt. 10)Gannamaneni Suresh, S/o. Ankam Raju, R/o.Pedda Kondaya Palem, Epuru Md., Palanadu D.. 11)Kalla Koteswara Rao, S/o. Seshaiah, R/o. Gopuvaripalem, Epuru Md., Palanadu Dt., 12) Parimi Venkateswarlu@Bujji, S/o.Kotaiah, R/o.Gopuvaripalem, Epuru Md., Palanadu Dt.,13) Desu Rama Rao, S/o. not known to the petitioner, Vinukonda Village & Mandal, Palanadu Dt.,14)Jakka Nageswara Rao, S/o Not know to the petitioner, R/o Vinukonda Village &Mandal, Palanadu Dt. 15)Macharla Subbaiah, S/o Ramaiah, R/o.Boggaram Village Epuru Md.,Palanadu Dt.,16)Gannavarapu Ramesh, S/o. Ragavaiah, R/o. Boggaram Village, Epuru Md.,Palanadu Dt. 17) Gannavaram Nagaraju, S/o.Ragavaiah, R/o.Boggaram Village Epuru Md.,Palnadu Dt.18)Thotakurthi Koteswarayya, S/o. Nasaraiah, R/o. Boggaram Village, Epuru Md., Palanadu Dt.19) Gannavaram Peddodu, S/o. Not known to the petitioner, R/o.Boggaram Village, Epuru Md., Palnadu Dt. 20)Parella Raghavamma, W/o.Not known to the petitioner, R/o.Boggaram Village, Epuru Md., Palnadu Dt. 21)Mancapati Anjaiah, S/o. Venkaiah, R/o. Boggaram Village, Epuru Md., Palnadu District, 22)Kakumanu Rama Chandra Rao, S/o. Subbarao, R/o.Boggaram Village, Epuru Md., Palnadu Dt. 23)Kakumanu Rajendra, S/o.Rama Chandrarao, R/o.Boggaram Village, Epuru Md., Palnadu Dt.,24)Kakumanu Parvathi, D/o.Rama Chandrarao, R/o. Boggaram Village, Epuru Md., Palnadu Dt. 25)Gongulurthi Venkateswarlu, S/o.Not known to the petitioner, R/o.Boggaram Village, Epuru Md. Palnadu Dt.,26)Chintha Chinna Anjaiah, S/o.Balaiah, R/o. Gundepalli Village, Epuru Md., Palnadu Dt, 27) Ahouri Anjarao S/o.Lingaiah, R/o Boggaram Village, Epuru Md., Palnadu Dt, 28)Kasaragadda Srinu, S/o. Kotaiah, Gundepalli Village, Epuru Mandal, Palnadu District,29)Davuluri Nageswarao, S/o. Not known to the petitioner, R/o. Gogulapadu Village, Rompicharla Mandal, Palnadu District,30)Chaluvadi Subba Lakshmi, W/o. Narayana Rao, R/o. Kota Centre, Narasaraopet, Palnadu District., 31) Kakumanu Rama Rao, S/o. Lakshmana Prabhu, R/o.Kota Centre, Narasaraopet Town&Mandal, Palnadu District.,32)Kolisetti Jagadeesh, S/o.Not Known to the petitioner, R/o. Narasaraopet Town & Md., Palnadu Dt.,33)Aluri Subbarao, S/o. Not known to the petitioner, R/o. Chinna Kondayapalem, Epuru Md., Palnadu Dt. 34)Kakumanu Hanuma Yamma, W/o. Krishna Murthy, R/o. Back Side Bustand, Narasaraopet Town & Mandal, Palnadu District., 35). Bandaru, W/o. Ram Kotaiah, R/o. Sattenpalli Road, Narasaraopet Town & Md. Palnadu District 36)Gangisetti Siva Rao, S/o.Pullaiah R/o.Stupam backside, Vinukonda Town & Md.,Palnadu D..37) Sakhamuri Chandra Rao, S/o. Ramgopal, Peda kondayapalem, Epuru Md., Palnadu Dt. 38) Ahouri Brahma Naidu, S/o.Egaiah, R/o.Gundepalli Village, Epuru Md., Palnadu Dt. 39)Marthi Hanumaiah, S/o.Sambaiah, R/o. Vankaiah, Epuru Md., Palnadu Dt. 40)Kethineni Veeraiah, S/o. Kotaiah, R/o. Peda Kondayapalem, Epuru Md., Palnadu Dt., 41)Desu Srinivasarao, S/o. Hanumantha Rao, R/o. A.T. Agraharam, Guntur, 42)Motamarri Subbarao, S/o.Krishna Murthy, R/o.Piduguralla Town, Palnadu Dt.,43)Motamarri Krishna Murthy, S/o.Not Known to the petitioner, R/o. Piduguralla Town, Palnadu Dt.,44)Mohammad Sujatha, D/o. Krishna Murthy, R/o.Dachepalli Town, Palnadu Dt.,45)The official Receiver, Guntur District Court, Guntur. ...Respondents

[illegible] (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).

తారీఖు తేది: 22-03-2024.

భట్రాజు కృష్ణకిషోర్, అడ్వకేట్

201, [illegible] గుంటూరు. సెల్: 9848560714, 9700068569